PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 26-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :51 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


# ఈ దశాబ్దం మోదీదే:

## ఏపీ సీఎం చంద్రబాబు




- ఈ దశాబ్దం మోదీదే: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణన.
- ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వం: చంద్రబాబు కొనియాడారు.
- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం: చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు, త్వరలో ప్రచారం చేస్తారు.

ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. పేజి 2లో ▶

## మొంథా తుపాను హెచ్చరికలు.. అధికారులతో పవన్ టెలీకాన్ఫరెన్స్



విజయవాడ: 'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. పేజి 2లో ▶

## అప్రమత్తమైన రవాణా శాఖ..

### హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సుల విస్తృత తనిఖీలు



2లో

## సజ్జనార్ ఫొటోతో సైబర్ నేరగాళ్ల మోసాలు



2లో

## ఆస్ట్రేలియా పర్యటన..

### కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరింది: మంత్రి నారా లోకేశ్




ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. పేజి 2లో ▶

## పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



సిద్దిపేట టౌన్: పేద, బలహీన వర్గాల నుంచి ఎదిగామని.. తమకు పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పేజి 2లో ▶

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం



బాపట్ల: బాపట్ల పట్టణ రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయిని ఈగల్ టీమ్, ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా పూరి నుంచి తిరుపతి వెళ్తున్న రైలులో గంజాయి లభ్యమైంది. ప్రకాశ్ అనే వ్యక్తి బరంపూర్ నుంచి కేరళకు గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

# జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణలో పరిపాలనా వ్యవస్థలో మరో కీలక సంస్కరణ చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అటవీ భూములకు సంబంధించిన వివాదాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా నిర్ణయాత్మక అడుగు వేసింది.

గతంలో అటవీ భూవివాదాలకు సంబందించిన వ్యవహారాల్లో జాయింట్ కలెక్టర్ బాధ్యతలు నిర్వర్తించేవారు.

అయితే ఈ వ్యవస్థలో ఆలస్యం, స్పష్టత లేమి, పరిపాలనా సమన్వయంలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది.నిమిత్తం జాయింట్ కలెక్టర్ పోస్టును రద్దు చేసి, ఇకపై జిల్లా అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లకు ఈ నూతన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

1967 అటవీ చట్టం, 1927 నాటి చట్టాల ప్రకారం అదనపు కలెక్టర్లకు ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పుతో పాలనలో జవాబుదారీతనం పెరిగి, అటవీ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని భావిస్తోంది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు అటవీ భూముల హక్కులను నిర్ధారించడం, అటవీ ప్రాంతాల సరిహద్దులను గుర్తించడం వంటి కీలక విధులు నిర్వర్తిస్తారు.

భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలను పూర్తి చేయడం వీరి బాధ్యత.ఈ కొత్త అధికారాల కింద, అటవీ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించడం, అవకతవకలపై విచారణ జరపడం, చట్టపరమైన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. పేజి 2లో ▶

## రాణించిన రో–కో..


### మూడో వన్డేలో టీమ్ఇండియా ఘన విజయం




2లో

## మొంథా' తుపాను భయం..

### కృష్ణా జిల్లాలో విద్యా సంస్థలకు సెలవులు



2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ నాయకులతో కేటీఆర్ ప్రత్యేక సమావేశం




- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం
- ప్రజలకు గత ప్రభుత్వంలో హైదరాబాద్ నగరానికి మనం చేసిన సేవలను అభివృద్ధిని గుర్తు చేయాలి

2లో

## పదేళ్లు రాష్ట్ర అభివృద్ధిని BRS పట్టించుకోలేదు : మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, జూబ్లీహిల్స్ అక్టోబర్ 25 జన తెలంగాణ**
పదేళ్లు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని పట్టించుకోని BRS ..,నేడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి ఓర్వలేక సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. శనివారం వీకర్స్ సెక్షన్ కాలనీలో కాంగ్రెస్ నేతలు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు విజయ, శోభారాణి, ఇందిరా, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్..తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం నుంచి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..తెలంగాణ యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తోందని అన్నారు..జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు..జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సమీపిస్తున్న వేళ .. హైదరాబాద్ నగరంలోనే కాక..యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ నెలకొని ఉంది..

## మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు.

**మద్యం షాపుల డ్రాకు అనుమతి ఇచ్చిన హైకోర్టు.
27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు.
కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు జరగనున్న మద్యం షాపుల డ్రా ప్రకియ.
మద్యం షాపుల డ్రాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది.
హైకోర్టు ఆదేశాలతో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలిగాయి.**

**హైదరాబాద్ అక్టోబర్ 25 జన తెలంగాణ,**
ఈ నెల 27న మద్యం షాపులకు డ్రా నిర్వహించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లను మొదలెట్టారు.
హైకోర్టు నుంచి మద్యం షాపులకు అనుమతి రావడంతో డ్రా ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా అధికారులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశాలిచ్చారు.
తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి.
మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా (లాటరీ) పద్దతిలో మద్యం షాపుల లైసెన్స్‌ల ఎంపిక జరుగుతుంది.
జిల్లాల వారిగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మద్యం షాపులకు దరఖాస్తులు దాఖలు చేసిన వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియకొనసాగుతుంది.
అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు , కోమురమ్ భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేట్ లో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

## నగర పరిశుభ్రత కోసం.. 'గ్రీన్ మ్యాన్' అవతారమెత్తి..!

ఉజ్జయిని: తన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన ఓ యువకుడు తనదైన ప్రయత్నం చేస్తున్నాడు. ఆకుపచ్చ రంగు దుస్తులు, మాస్కు ధరించి.. రోజూ ఉదయం మూడు గంటల పాటు వ్యర్థాలు ఏరివేత కార్యక్రమాన్ని చేపడుతున్నాడు. గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా దీన్ని కొనసాగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు.
ఉజ్జయినికి చెందిన 24ఏళ్ల యువకుడు, స్థానిక విక్రమ్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఉదయం ఐదు గంటలకు నిద్రలేచి, ఆరు గంటల వరకు సిద్ధమై ఓ పాలీథిన్ కవర్ పట్టుకొని ఎలక్ట్రిక్ బైక్ పై బయలుదేరుతాడు. ఆకుపచ్చ రంగు దుస్తులు, ట్రాక్‌సూట్, గ్లౌజు, బూట్లు ధరించి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తాడు. రోడ్డు పక్కన కనిపించే ప్లాస్టిక్ బాటిళ్లు, పాలిథీన్, గ్లాస్ తదితర వ్యర్థ వస్తువులను సేకరిస్తాడు.
సాష్టాంగ ప్రణామం.. సంతాన భాగ్యం..!
పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సదరు యువకుడు పేర్కొన్నాడు. ఈ ప్రత్యేకమైన డ్రెస్ లేకుండా గతంలో ప్రయత్నించానని, అయితే, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ స్ఫూర్తితో భిన్నంగా ఆలోచించి ఈ దుస్తులు ధరించినట్లు వెల్లడించాడు. దీంతో అనేక మంది తన ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ప్రోత్సహిస్తున్నారని చెప్పాడు. అయితే, తన పేరు, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలు చెప్పడం ఇష్టం లేదన్న ఆయన.. ఈ కార్యక్రమం కోసమే గ్రీన్ సామ్రాట్ అని పేరు పెట్టుకున్నట్లు వివరించాడు. దీంతో ఆ యువకుడు ఎవరనే విషయం సస్పెన్స్‌గానే ఉండిపోయింది.

# మొంథా' తుపాను భయం..

**మొదటి పేజీ తరువాయి**
మచిలీపట్నం: ఈ నెల 27, 28, 29 తేదీల్లో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు కలెక్టర్ డీకే బాలాజీ సెలవులు ప్రకటించారు. మొంథా తుపాను కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి ఇళ్లకు వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. ఇది క్షేత్ర స్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు

# రాణించిన రో-కో..

**మొదటి పేజీ తరువాయి**
సిడ్నీ వేదికగా మూడో వన్డేలో ఆస్ట్రేలియా, టీమ్ ఇండియా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారతజట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ తొలుత 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. టీమ్‌ఇండియా ఈ లక్ష్యాన్ని 38.3 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్యాటింగ్‌లో భారత్‌కు శుభారంభం దక్కింది. రోహిత్ శర్మ (121లిబీ 125 బంతుల్లో, 13 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (74లిబీ 81 బంతుల్లో, 7 ఫోర్లు) అద్భుతంగా రాణించారు.తొలుత శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మొదటి వికెట్‌కు 69 పరుగులు జత చేశారు. 24 పరుగుల వద్ద గిల్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లి తొలి బంతికే తన పరుగుల ఖాతా తెరిచాడు. మొదటి రెండు వన్డేల్లో వరుసగా డకౌట్ అయిన కోహ్లి ఈ మ్యాచ్‌లో మాత్రం తన రిథమ్‌లోకి వచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. రో- కో ధాటికి ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. వీరు మూడో వికెట్‌కు 169 బంతుల్లో 168లి పరుగులు జత చేశారు. రెండో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన రోహిత్ ఈ వన్డేలోనూ అద్భుతంగా రాణించి, సెంచరీ (105 బంతుల్లో) చేశాడు. రోహిత్ శర్మకు ఓవరాల్‌గా ఇది 50వ సెంచరీ. వన్డేల్లో అతడికిది 33వ శతకం. ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసింది కూడా రోహిత్ శర్మనే. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లి (5 సెంచరీలు) ఉన్నాడు.
మొదటి రెండు వన్డేల్లో విఫలమైన కోహ్లి ఈ మ్యాచ్‌లో ఫామ్‌లోకి వచ్చాడు. 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అలాగే ఓ అరుదైన రికార్డునూ సాధించాడు. విరాట్ కోహ్లి వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఇంతకు ముందు మూడోస్థానంలో ఉన్న అతడు.. ఈ మ్యాచ్‌లో కుమార సంగక్కరను (14234 పరుగులు) అధిగమించాడు. కోహ్లి కంటే ముందు 18426 పరుగులతో సచిన్ తెందూల్కర్ ఉన్నాడు.
ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ మాత్రమే ఒక వికెట్ పడగొట్టాడు. మిగతా బౌలర్లంతా తేలిపోయారు. అంతకు ముందు ఆసీస్ బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56), మిచెల్ మార్ష్ (41) రాణించారు. టీమ్‌ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు.

# ఆస్ట్రేలియా పర్యటన

**మొదటి పేజీ తరువాయి**
క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

## పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**మొదటి పేజీ తరువాయి**
మంత్రివర్గ సమావేశంలో చర్చకు రాని మాటలు.. మాట్లాడినట్లుగా ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పటం సరికాదన్నారు. తమను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సమంజసం కాదని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో.. 20 నెలల్లో మేము ఏం చేశామో సచివాలయం దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ జెండాను నమ్ముకుని పనిచేస్తున్నామని, ఏదేమైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలన్నారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించామని, కేవలం 20 నెలల్లో భారాస నాయకులకు ఇంత ఆక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటికీ వడ్డీ కడుతున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో త్వరలోనే తెలుస్తుందన్నారు. హరీశ్‌రావు తన అనుచరులతో తిట్టించటం బాధగా ఉందని, వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**
విధి నిర్వహణలో భాగంగా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం కూడా వీరికి ఉంటుంది.ఈ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు సూచనలు అందాయి.అయితే, ఈ కొత్త అటవీ బాధ్యతలతో పాటు అదనపు కలెక్టర్లు తమ సాధారణ పరిపాలనా విధులను కూడా యధావిధిగా కొనసాగించాల్సి ఉంటుంది.జిల్లా కలెక్టర్‌కు సహాయకులుగా రెవెన్యూ, భూ కేటాయింపులు, పౌర సరఫరాలు, భూభారతి వంటి అంశాలను పర్యవేక్షించడంతో పాటు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల అభివృద్ధి ప్రణాళికలను కూడా వీరే చూస్తారు. పచ్చదనం, పరిశుభ్రత వంటి ప్రత్యేక కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ వీరి విధుల్లో భాగంగా ఉంటాయి.

## మొంథా తుపాను హెచ్చరికలు.. అధికారులతో పవన్ టెలీకాన్ఫరెన్స్

**మొదటి పేజీ తరువాయి**
తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు.
ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఈ దశాబ్దం మోదీదే:

**మొదటి పేజీ తరువాయి**
కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. "భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే" అని చంద్రబాబు వెల్లడించారు.
ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్‌ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు.
రాష్ట్రం లో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## అప్రమత్తమైన రవాణా శాఖ..

**మొదటి పేజీ తరువాయి**
హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో తెలంగాణ రవాణా శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు బస్సులను అధికారులు తనిఖీ చేస్తున్నారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డుప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు.ఎల్బీ నగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు.

## సజ్జనార్ ఫొటోతో సైబర్ నేరగాళ్ల మోసాలు

**మొదటి పేజీ తరువాయి**
హైదరాబాద్: హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఫొటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫొటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. "వాట్సప్‌లో డీపీగా నా ఫొటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దు" అని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ నాయకులతో కేటీఆర్ ప్రత్యేక సమావేశం

**మొదటి పేజీ తరువాయి**




జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని ఆయన అన్నారు.
నగర నాయకులకు, జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. "మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్ల, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.
మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన 'హైడ్రా విధ్వంసం'ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "ఇప్పటికే రెండుసార్లు జీహెచ్‌ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

# విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడేది అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ )

-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సహస్ర జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

- ఏఐ ఎస్ ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య)

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 సిరిసిల్ల ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో సహస్ర జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ...అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోని అతి పురాతన విద్యార్థి సంఘంలో ఒకటి దీనిని 1936 ఆగస్టు 12న లక్నోలో స్థాపించారు. ప్రారంభంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ఇది విద్యార్థులలో దేశభక్తిని నింపింది ప్రస్తుతం ఇది భారత కమ్యూనిస్టు పార్టీతో అనుబంధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై 20 నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. సిరిసిల్లలోని సహస్ర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని అన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రవేటు దీపావళిలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య పాల్గొన్నారు AISF రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి

# పాఠశాల ఆవరణలో నిత్యం పరిశుభ్రత పాటించాలి

-జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఉమెన్ జనగామ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు 7 రోజులు స్పెషల్ క్యాంపు కార్యక్రమము నందు రెండవ రోజు జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మనం నిత్యజీవితంలో తప్పకుండా పరిశుభ్రతను పాటించాలి అని దాని ద్వారానే మనము ఆరోగ్యంగా ఉండగలమని “ఆరోగ్యమే మహాభాగ్యము” అని వివరించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల ప్రాముఖ్యత కూడా ఎంతో అవసరం అని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అరుణ కుమారి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి పాఠశాల ఆవరణలోని కలుపు మొక్కలను తొలగించి పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రతను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినులు,నాయకులు కాంసాని భాస్కర్ రెడ్డి , సాదం మధుసూదన్,కరోబర్ పాషా ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

-అమృత్ 2.0 కు సిరిసిల్ల మున్సిపాలిటీ ఎంపిక

-వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 సిరిసిల్ల ప్రతినిధి



సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.

అమృత్ 2.%ా% పథకం కింద సిరిసిల్ల మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

-ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ,

జీఐఎస్ సాంకేతికత ఆధారంగా బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్లు, అర్బన్ జియో-పోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు.వారం రోజుల్లోగా వివిధశాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులం దరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.

సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీ టీ సీ పీ వో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి

-వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ లో ఘటన

కుటుంబంలో తీరని విషాదం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 వేములవాడ



వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు తన స్వంత వ్యవసాయ బావిలో పడి కీసరి అనిల్ అనే యువ రైతు మృతి చెందాడుశుక్రవారం రాత్రి ఈ దుర్ఘటన జరగగా, శనివారం ఉదయం గ్రామస్తులు అతడి మృతదేహాన్ని బావి నుండి వెలికి తీశారు

వివరాల్లోకి వెళ్తేఫజల్ నగర్కు చెందిన కీసరి అనిల్ శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఆయన బావిలో జారిపడినట్లు తెలుస్తోంది. రాత్రంతా బావిలో ఉండగా, శనివారం ఉదయం అనిల్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతకగా, బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గ్రామస్తులు కలిసి మృతదేహాన్ని బయటకు తీశారుయువ రైతు అనిల్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు అనిల్కు భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భర్త మృతితో భార్య, పిల్లలు గుండెలు పగిలేలా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలైన చిన్నారుల దీనగాథ స్థానికులను కలచివేసింది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబానికి అనిల్ మరణం తీరని లోటు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# చందుర్తిలో ఉరి వేసుకుని అంగన్వాడి టీచర్ ఆత్మహత్య..

మేకర్తి దినపత్రిక అక్టోబర్ 25/10/25 ప్రతినిధి



చందుర్తి మండలం సనుగుల దేవుని తండాకు చెందిన అంగన్వాడి టీచర్ గొట్టె పరిమళ శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గత 23 సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్ విధులు నిర్వర్తిస్తున్న పరిమళ అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు, గ్రామస్తుల చర్చించుకుంటున్నారుమృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. పరిమళకు భర్త నరేష్, కుమారులు శరత్ కుమార్, సుశాంత్ లు ఉన్నారు. పరిమళ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.. ఘటన స్థలానికి చేరుకున్న చందుర్తి పోలీసులు

# జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ




మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 సిరిసిల్ల ప్రతినిధి

జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాధ్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రసాదం అందజేసారు. శనివారం సమీకృత జిల్లాకార్యాలయాలసముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసిశుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 హైదరాబాద్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని ఐఏ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఎర్రగడ్డ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణరావు ఎమ్మెల్యేలు ఎంఎల్సీ లు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు..ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు..

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:-



మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

తన జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన చిచ్చుల వరుణ్ రాజ్ నిత్య కుమారుడు లీహన్.. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన చిచ్చుల వరుణ్ రాజ్ నిత్య కుమారుడు లీహన్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భావితరాల వారికి పర్యావరణన్నీ అందించాలని కోరారు .ఇట్టి కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధ్యానాన్ని కూడా కొనుగోలు చేయాలి

-బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు

బొంపల్లి సురేందర్ రావు

ఎద్దండి నరసింహారెడ్డి




మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, ఎద్దండి నరసింహారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందిఆరుగాలం శ్రమించి రైతులు వడ్లను పండించి కొనుగోలు సెంటర్లకు తీసుకు వచ్చిన తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం ద్వారా వరి ధాన్యము తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి ప్రభుత్వము వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. మరియు వారికి కొనుగోలు సెంటర్లలో పరదాలు (తార్పాల్) అందించాలని కోరుతున్నాం. గతంలో హామీలు ఇచ్చిన విధంగా వడ్లకు బోనస్ ఇచ్చి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆప్షన్ సర్వర్ పాషా సీనియర్ నాయకులు దబ్బెడ రాజు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 25 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



గడ్డం సాయిరాం గౌడ్ 25 సంవత్సరంల వివరాల్లోకి వెళితే కాటం నర్సింలు మేస్త్రి దగ్గర తాపీ పని చేస్తాడు. వీరి సతీమణి గడ్డం స్వాతి ఒక 11 నెలల బాబు ఉన్నాడు పేరు గడ్డం అయాన్ష్సమస్య ఏమనగా గడ్డంస్వాతిరెండు కిడ్నీల్లో ఒక కిడ్నీ సమస్య వచ్చింది. ఆర్విఎం హాస్పిటల్ లో చూపించారు. ఒక కిడ్నీ తీసివేయాలని చెప్పారు. హాస్పిటల్ ఖర్చులకు నిరుపేద కుటుంబం మన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థను సంప్రదించడం జరిగింది. అందుకని ఆ కుటుంబాన్ని స్వచ్ఛంద సంస్థ దాతల ద్వారా ఆపరేషన్ చేయించడం మరియు వారి కుటుంబానికి 2 నెలకు సరిపడా కిరాణం 50 కేజీ బియ్యం హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

**-టిపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్**

మేకార్తిదినపత్రిక
అక్టోబర్25ప్రతినిధి




తెలంగాణ రాష్ట్రంలో వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో, అన్ని స్థానాల నుంచి తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఉండగా నాలుగవ స్తంభంగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు జిలకర రవికుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో కూనప రెడ్డి, హరిప్రసాద్, ఐఐస్ రిటైర్డ్ ఆఫీసర్ రాష్ట్ర స్టార్ క్యాంపినర్ మెదక్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్యామ్ రావు, గడ్డం బాబన్న, భోగి బాబు, గుడిసె ప్రభు , కిన్నర కనకయ్య, పి. బాబురావు, ఏం స్వామి, బి. శ్రీనివాస్

# ఐదు బంగారు పతకాలు సాధించిన రిటైర్డు సీజీఎం.



జలమండలి లో చీఫ్ జనరల్ మేనేజర్ గా రిటైర్డ్ అయిన సోమ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 11,12 తేదీలలో గుంటూరులో నిర్వహించిన 7వ నేషనల్ మాస్టర్స్ ఆక్వా టిక్ చాంపియన్ షిప్‌లో ఐదు బంగారు పతకాలు సాధిం చారు.జగన్ మోహన్ రెడ్డి 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 200 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల బటర్‌ఫ్లై , ఫ్రీ స్టైల్ రిలే వి భాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు గెలుచుకున్నా రు. ఈ విశిష్ట విజయాన్ని పురస్క రించుకొని, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్ స్వ యంగా ఆయనను సన్మానించి అభి నందించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిభ, క్రమ శిక్ష ణ, క్రీడా ప్రగతిపట్ల అంకి తభావం జలమండలి సిబ్బం దికి ప్రేరణగా నిలుస్తుందని ఎండీ తెలిపారు.జగన్ మో హన్ రెడ్డి డి ప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, చీఫ్ జనరల్ మేనేజర్, సిజిఎం హోదాలలో విధులు నిర్వహించి 2006లో పదవీ విర మణ పొందారు.బోర్డు స్థాపన నాటి నుండి సేవలం దించిన ఆయన 75-79 ఏళ్ల వయో విభాగం పోటీ లలో పాల్గొని విజయం సాధిం చారు. ప్రస్తుతం ఆయన వయసు 77 ఏళ్లు. ఇంత పెద్ద వయస్సులో క్రీడా పోటీ లలో పాల్గొని ఐదు మెడల్స్ సాధిం చడం చాలా గొప్ప విషయ మని అధి కారు లు చెప్పారు.

# 1,50,000.రూ. ఎల్ ఓ సి అందజేసిన

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్**

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 25
జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామ పద్మశాలి సామాజిక వర్గ కుటుంబానికి చెందిన రాపెల్లి. కమల %w/o% నారాయణ మోకాళ్ళ మార్పిడి సమస్యతో బాధపడుతుండగా, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల.బాల్ రెడ్డి మరియు బండనాగారం గ్రామ శాఖఅధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్ష యాబై వేల రూపాయల (1,50,000) ఎల్ వో సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ వో సి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్(ఎల్ వో సి)ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు.

# సిద్దిపేట పట్టణంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పర్యటనా

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 సిద్దిపేట
టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్



సిద్దిపేట పట్టణంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ పర్యటించడం జరిగింది. మంత్రిగారి పర్యటనలో భాగంగా మొదట సిద్దిపేట పట్టణ నడిబొడ్డులోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం సందర్శించగా దేవాలయ కమిటీ సభ్యులు బైరి నాగమణి శాలువ కప్పి ఆహ్వానించగా, పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంత్రికి స్వామివారి దర్శనం చేయించారు. తదనంతరం మంత్రి పత్రిక సమావేశాన్ని నిర్వహించి సిద్దిపేటలో ఏళ్ల తరబడి రాచరిక పాలన నడుస్తుందని నేడు ప్రజా ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల అవసరాలను తీరుస్తూ ప్రజల సంక్షేమం కోసం పాల్పడుతున్న విషయాన్ని జీర్ణించుకోలేని స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారన్నారు. తదనంతరం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి స్థానిక సిద్దిపేట జిల్లాలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ హాస్టల్ ని సందర్శించి అక్కడ పిల్లలతో కలిసి సహబంతి భోజనం చేసి విద్యార్థుల యోగక్షేమాలు హాస్టల్లో ఉన్న వసతులగురించి ఆరాతీశారు. తదనంతరం తన పర్యటనను ముగించుకొని హైదరాబాద్ పయనమయ్యారు. ఇట్టికార్యక్రమలో సిద్దిపేట డిసిసి లీగల్ సెల్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్, గంప మహేందర్, బొమ్మల యాదగిరి, ఎస్సీ ఉపకులాల నాయకులు బైరి వెంకటేశం, స్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం

**-హైదరాబాద్ బీఆర్ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**-ప్రజలకు గత ప్రభుత్వంలో హైదరాబాద్ నగరానికి మనం చేసిన సేవలను అభివృద్ధిని గుర్తు చేయాలి.**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25
హైదరాబాద్






జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. “హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి” అని ఆయన అన్నారు.నగర నాయకులకు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. “మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్లు, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి” అని ఆయన దిశానిర్దేశం చేశారు.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన ‘హైడ్రా విధ్వంసం’ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. “ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం” అని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం 200 కోట్ల

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25
సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్

రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయమును సందర్శించి విద్యార్థులతో సంభాషించి గురుకులంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి వారికి అదనంగా కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు.సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్య మంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్య మంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్న విద్యా మరియు భోజన, వసతి సౌకర్యాలను నేరుగా తెలుసుకోవడానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు.గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో బడ్జెట్ పరంగా సమస్యలు రాకుండా చూస్తామని టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ సాలరీకి ఇలాంటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారంతో కూడిన మెనూ నిర్ణయించి అన్ని గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో మెనూ ఖచ్చితంగా అమలు చేసి భోజనం పరంగా విద్యార్థులు ఇబ్బంది రాకుండా అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు , సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే. హేమావతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే మంచి విద్యా ముఖమని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా లోని అన్ని గురుకులాలను తనిఖీ తనిఖీ చేసి విద్యార్థులకు విద్య, భోజన, వసతి పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసికంగా దూరంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రమశిక్షణ పాటిస్తూ తప్పక వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చెయ్యాలి

**-ఎలక్షన్ సిఈఓ సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25
ప్రతినిధి




సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

2002 ఎలక్టరల్ ను 2025 ఎలక్ట్రోరోల్ మ్యాపింగ్ పూర్తి చేసి సరిచూసుకోవాలని తెలిపారు, బిఎల్ఓ ల పనిని సులభతరం చేసేలా పోలింగ్ కేంద్రం వారీగా ఎన్నికల సన్నాహక పనుల్లో వేగం పెంచేలా బిఎల్ఓ మొబైల్ యాప్ ఉండనుందని, వీటి ద్వారా ఓటర్ల వివరాలను సేకరించడం, ధృవీకరించడం, ఫోటోలు అప్లోడ్ చేయడం సులభంగా ఉండనుందని, తద్వారా సులభంగా పొరపాట్లు జరగకుండా డేటా నాణ్యత పెరుగుతుందని తెలిపారూ.పోలింగ్ స్టేషన్ వారిగా కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలని, ఓటరు వివరాలను క్యాటగిరీ ఏ బి సి డి లుగా చేసి 2002 జాబితాతో సరిచూసుకొని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. బిఎల్ఓ మొబైల్ యాప్ వినియోగం పై రోజు వారీగా వారం రోజులు ప్రతి ఇద్దరు పోలింగ్ సూపర్వైజర్ల చొప్పున మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ దిశగా కృషి చేసి ఎలక్ట్రోరోల్ ను ఎక్కడ పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకే ఓటరు జాబితాను క్యాటగిరీ ఏ ను బీఎల్ఓ యాప్ ద్వారా సరిచూసుకొని సిడి లతో మ్యాపింగ్ చేసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ప్రతి రెండు పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సూపర్వైజర్ లకు శిక్షణ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 25 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్/ జూనియర్ కాలేజ్ ముస్త్యాల విద్యార్థినీ/ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది,సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్,




సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అల్లూరి లక్ష్మణ్ కి శాలువా కప్పి పూల మాలతో ఘనసాతం

-పలికిన 37వ వార్డ్ కౌన్సిలర్ సాకీ బాల్ లక్ష్మి ఆనంద్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25ం సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్

సిద్దిపేట నియోజకవర్గం కు విచ్చేసిన దళిత బిడ్డ ఎస్సీ .ఎస్టీ మైనారిటీ సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్న కి శాలువా కప్పి పూల మాలతో ఘన స్వాగతం పలికిన 37 వ వార్డ్ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ ఈ సందర్భంగా మంత్రి తో కలిసి స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతు మొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాటలకూ స్పందిస్తూ దండు ప్యాలం బ్యాచ్ లాగా తెలంగాణ ప్రజలను 10 ఏండ్లు దోచుకొని దాచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు అంతేకాకుండా యాడికి పోయిన సిద్దిపేట అభివృద్ధి చూడండి అని ప్రగాల్బలు పలికే హరీష్ రావ్ సిద్దిపేట కు మాత్రం ఒరేగబెట్టింది ఏమి లేదన్నారు సిద్దిపేట లో గత పది సంవత్సర కాలంలో చేయని పనులను 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించందని రాబోయే రోజుల్లో సిద్దిపేట అభివృద్ధి కి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేయాడమే లక్షంగా పని చేయాలనీ కార్యకర్తలకు దిశనిర్దేశ్యం చేసారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సాకీ ఆనంద్ గూడూరి



శ్రీనివాస్, దరిపల్లి చంద్రం , గంప మహేందర్ కౌన్సిలర్లు ఎండి రియాజుద్దీన్, పయ్యావుల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర,జిల్లా, పట్టణ మహిళా కమిటీల నియామకం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 వేములవాడ

వేములవాడ మున్నూరు కాపు నిత్యన్న దాన సత్రంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర జిల్లా, పట్టణ మహిళా కమిటీలను నియమించారు. ఈ కమిటీలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా ద్వారక శ్రీదేవి, సెక్రెటరీ ముప్పిడి సునంద, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు రామతీర్థపు మాధవి, జిల్లా అడ్వైజర్ కమిటీ చైర్మన్ నామాల ఉమా, జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన, జిల్లా ఉపాధ్యక్షురాలు కొండ పావని, తోపాటు పట్టణ



గౌరవాధ్యక్షులు సగ్గు పద్మ, అధ్యక్షురాలు రామతీర్థపు రామా, ఉపాధ్యక్షులు గోలి రమ, తో పాటు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధికార ప్రతినిధిగా ముప్పిడి శ్రీనివాస్, పట్టణ, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేసి సర్వతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, 33 శాతం మహిళా రిజర్వేషన్ కు సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు మహిళలు ముందుండాలని కోరారు. త్వరలో మున్నూరు కాపు పటేల్ సంగం గర్జన సభ నిర్వహిస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, జిల్లా యూత్ అధ్యక్షులు మారం కుమార్, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమరయ్య, తోపాటు మహిళలు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హిమేష్ ను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

-మెరుగైన చికిత్సకు ఆదేశం అత్యవసర చికిత్సల నిమిత్తం ఐదు లక్షల మంజూరు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 హైదరాబాద్

యశోద ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను షెడ్యూ లు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం సాయం త్రం పరామర్శించారు.చికిత్స పొందు తున్న హిమేష్ కు అందు తున్న వైద్య సేవలు గురించి మంత్రి ఆసు పత్రి వైద్యులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. హిమేష్ కు మెరుగైన సేవలు అందిం చాలని, ఎంతటి ఖర్చు అయినా భరిస్తామని ఈ సందర్భంగా ఆసు పత్రి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్ కుమార్ గోరుకంటి కి చెప్పారు. పిడుగు పాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్ ను మెరు గైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసు పత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చికిత్స కోసం ఆస్పత్రి కి తీసుకు వచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజ మాన్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ రూ.5 లక్షలు మం జూరు చేయిం చారు. జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్ర మాదంలో గాయపడటం బాధా కర మని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ కు అండగా ఉంటా మని, కలత చెంద వద్దని హిమేష్ తల్లి దండ్రులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ధైర్యం చె ప్పారు. హిమే ష్ ను పరామర్శిం చిన వారిలో మంత్రి



తోపాటు ఎస్సీ డిడి అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్, హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి, ఏడి శ్రీనివాస్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ గెలిపించండి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 హైదరాబాద్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని నందనానగర్,బంజారా కాలనీల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు గడప గడప ప్రచారం నిర్వహించారు..జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.



# పెన్షనర్స్ బెనిఫిట్స్ ఇవ్వాలి.



-లేనిపక్షంలో కుటుంబాలతో కలిసి 17న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో మహా ధర్నా
-సెక్రటేరియట్ లోని చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన
-తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25 హైదరాబాద్

పదవి విరమణ చేసిన పెన్షనర్లు అందరికీ రావలసిన పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కే లక్ష్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో కలిసి సెక్రటేరియట్ లోని చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిన పెన్షనర్లకు బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకవెళ్ళామని ఆయన నేటి వరకు ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. రిటైర్మెంట్ అయినా వయసులో ఉద్యమాలు పోరాటాలు చేయలేమని ఇప్పటికే చాలామంది అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రిటైర్మెంట్ అయిన ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని బెన్ఫిట్స్ తో పాటు సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో బాధిత ఫెన్షనర్స్ కుటుంబ సభ్యులతో కలిసి 17న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# పరకాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- బొచ్చు కళ్యాణ్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25



పరకాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం లిటిల్ ఫ్లవర్ స్కూల్, శారద హైస్కూల్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పరకాల పట్టణంలోని ఎస్ఎంహెచ్ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇక పరకాల పట్టణంలో సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను స్థాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు, కార్యదర్శి ప్రేమ్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయి తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిద్దుపూడి విద్యుత్ ప్రమాద బాధితునికి యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 25



యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావుకు రూ. 1,00,000 ఆర్థిక సహాయం అందజేశారు.
కొన్ని రోజుల క్రితం వెంకటేశ్వరరావు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రమైన గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ట్రీట్మెంట్ కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు, దాతల సహకారంతో సోషల్ మీడియా ద్వారా నిధులు సమీకరించి రూ. 1,00,000 ఫండింగ్ చేశారు.ఆ మొత్తాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో ఫౌండేషన్ చేసిన కృషి ప్రశంసనీయం అని పేర్కొన్నారు. దాతల సహాయస్ఫూర్తిని అభినందిస్తూ సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com